# కోరిక

నలభై అయిదేళ్ళ నరసింహంగారు ముప్పైఏళ్ళ పడక కుర్చీలో కూర్చొని ఏభై ఏళ్ళ వానిలా వెనక్కు వాలారు. ఇరవై ఏళ్ళ కూతురు మహాలక్ష్మి గురించి ఆలోచనల్లో కుమిలిపోతూ.

ఆలోచనఅంటే ముచ్చట పడే నరసింహంగారు ఆలోచిస్తూ ఎప్పుడూ బాధపడలేదు. తన ప్రాణానికి ప్రాణంగా పెనవేసుకు పోయిన భార్య పోయినప్పుడు గాని, కొడుకు లిద్దరూ వాటాలు పంచుకొని భూమిని విడగొట్టి ముక్కుమొహం తెలియని వారికి అమ్మి, పెళ్ళికి ఎదిగిన మహాలక్ష్మిని ఒదిలి పట్నం వెళ్ళిపోయినప్పుడు గాని ఇంతగా బాధపడలేదు. ఉన్నకాస్త కొండ్రా ఎలాగయినాసాగు చేయించుకొని జీవితాన్ని నెట్టుకురాక పోతానా అని ధైర్య పడ్డారు.

మహాలక్ష్మి పెళ్ళిచేసి కొండంత బరువు దింపుకొని హాయిగా గుండెల్నిండా ఇంకా ఊపిరి పీల్చుకోక ముందే అల్లుడి చావుకబురు తెలిసిన నాడుకూడా ఇంతబాధ పడలేదు నరసింహంగారు. విధి తన కూతుర్ని చిన్నచూపు చూసిందని సరిపెట్టుకున్నారు.

కానీ...కానీ... ఈ వార్త నరసింహంగార్ని నిలువునా కలవర పెట్టి, కంపర మెత్తిస్తోంది. అవును "వేదనయే లేని బ్రతుకు దూదికన్న తేలికౌను" వేదన.

గుండెను నిలువునా చీల్చి చెండాడే వేదనను కోరి భరించే దెవరు? వ్రాయడానికి, చెప్పుకోడానికి, పది మందిలో ముచ్చటించుకోడానికి ఉపయోగపడే మాటలను జీవితాన్కి అన్వయించు కోవడం ఎవరి తరం? ఎవడబ్బ తరం??

అసలు ఇలాంటి వార్తను కల్లో ఊహించడానికి అసహ్యపడే నరసింహంగారు దాన్నే

● ఆడారి వెంకటరమణ

ఎదుర్కోవలసిన పరిస్థితి ఆసన్నమయింది. దేన్నైతే అసహ్యించుకొని దూరంగా తరిమేస్తాడో అదే మరింత చేరువైతే మనిషి బ్రతుకు దుర్భరం-నరకం.

"నాన్నా! భోజనానికి వేళయింది లే" అంది ఇంట్లోంచి మహాలక్ష్మి. ఆ పిలుపుకు ఆలోచనల్లోంచి తేరుకున్న నరసింహం గారు మరీ బెంబేలు పడిపోయారు, బాధ గొంతును పెగలనీయడం లేదు. తప్పని సరిగా, యాంత్రికంగా లేచి ఇంట్లోకెళ్ళి నాలుగు మెతుకులు కెలికి భోజనం అయిందనిపించుకున్నారు.

మహాలక్ష్మి వంట పాత్రలను కడిగే ప్రయత్నంలో వుంది.

ఆనవాయితీగా అలవాటయిన వడక కుర్చీలో చేరి, లంకాకు చుట్టతో మేఘాలు సృష్టిస్తూ ఆలోచనల ఆకాశంలోకి దృష్టి సారించారు.

"ఓయ్! నరసింహం అల్లుడు పోయాట్ట. ముప్ఫైయేళ్ళనాటి పిల్ల ఏం చేస్తావు? ఆచారం. సంప్రదాయం అని ప్రేలాడి దాని బ్రతుకు బుగ్గి పాలు చెయ్యకు. యోగ్యుడయిన వాణ్ణి చూసి మళ్ళా..."

"వోర్నాయ్ బ్రహ్మా! రెండో పెళ్ళా పిత్తు దయ్యాక్ లేకపోతే పిలువ్వా పాతేసేవాణ్ణే. ఒళ్ళు దగ్గరుంచుకొని మాట్లాడ్డం చేస్కో. వస్తాను"

అన్నను చెరపకు ఆచారం. కులం అంటూ ప్రాకులాడాను. అదే మరికొంచెం ఆలోచించాల్సింది. ఇంత దారుణమవ్వాల్సొచ్చేది కాదు.

"అమ్మాయ్! కొంచెం మంచినీళ్ళందుకోమ్మా!"

గ్లాసులో మంచినీళ్ళతో వచ్చింది. మరో చేతిలో పత్రిక.

"ఈ పరిస్థితుల్లో, ఈ వయసులో ఇలాంటి పుస్తకాలు చదవడం అంతమంచిదికాదమ్మా"

"ఊసుపోక బొమ్మలు చూస్తున్నాను. వద్దంటే మానేస్తాలెండి" అంటూ బాధగా పత్రికను గిరాటేసి ఇంట్లోకి పోయింది.

పైకి, ఏడుస్తున్న ఎక్కిళ్ళు వినిపిస్తునే ఉన్నాయి లోపల్నుంచి.

'పిచ్చిపిల్ల' అని మనసులోనే గొణుక్కున్నారు నరసింహంగారు.

"నాన్నా! కామాక్షమ్మ వాళ్ళు సిన్మాకెళ్తున్నారు. నేనూవెళ్తాను"

"సిన్మాలు అట్టే చూడ్డం మంచిదికాదమ్మా"

"నన్నింటికి ఇలాగే కట్టడిచేస్తున్నారు ఎందుకీ వెధవ బ్రతుకు" అని కుమిలి కుమిలి ఏడ్చింది మహాలక్ష్మి.

మహాలక్ష్మి ఇంకా చిన్నది బాధపడుతున్నట్లు పైకి ఏడ్వగలదు. మరినేను...గుండెల్లో చెయ్యి పెట్టి కెలికినట్లయింది నరసింహం గార్కి.

లోపల వంట పాత్రలు సర్దుతున్న చప్పుడు.

అసలు డాక్టర్ని పిలిపించక పోయినా సరిపోయేది. ఆ వార్త చెవిని పడకపోయినా బాగుండేది, ఆ విషయం తెలిసిన దగ్గరనుండే ఒకటే బాధ, ఆరాటం, జుగుప్స, భయం-ఫలితం అయోమయం.

అసలు దానికా అవకాశం ఎలాచిక్కింది?

కోప్పడితే ఏ అఘాయిత్యం చేస్తుందో?

ఇంట్లో ఉండటానికి మనసొప్పక "అమ్మాయ్! పైకొస్తాను తలుపు వేస్కో అమ్మా" అంటూ ఆలోచనలను పడక కుర్చీలోనే సమాధి చేసి వీధిలోకెళ్ళారు నరసింహంగారు.

వంట పాత్రలు తోముతోందిగాని మనసు 'వికలంగా' గజిబిజిగా కలగాపులగంగా ఉంది మహాలక్ష్మికి.

అసలా డాక్టరు చెప్పిన మాట వినక పోయినా బాగుండేది. ఇదంతా కలయినా బాగుండేది.

తన కడుపులో పాపాయి పెరుగుతోందా? కడుపులోఎవరో కదులుతున్నట్లేఅనిపించింది.

అసలు డాక్టర్ని పిలిపించకపోతేబావుణ్ణు, నేను గర్భవతినని మా నాన్నతో చెప్పింది

# ఒక కోణంలో....

* స్నేహం : ప్రేమ అనే తోటలో విరబూసిన పువ్వే "స్నేహం"
* లోకం : లోపాన్ని తొంగిచూసేది "లోకం"
* ఆశ : స్వార్థముతో కూడుకున్నది "ఆశ"
* ప్రేమ : పరస్పరాకర్షణల నడుమ ప్రభవించేదే "ప్రేమ"
* దైవము : వింతందాలను అందించే ప్రకృతే ఆ దేవదేవుని ఆకృతి—
* అందం: మనిషిని నిముషము సేపు నిలబెట్టేదే "అందం"
* ఆకర్షణ: మనిషిని శాశ్వతముగా కట్టుబడిచేసేదే "ఆకర్షణ"

—బంగం వేణుగోపాల్.

ఆ డాక్టరేగా! ఈ ప్రమాదం నుండి తప్పించమంటే ప్రాణం పోయడమే గాని తీయడం తనచేతగాదట!

నాన్న ఎంత కుమిలిపోతున్నాడో? ముసలి ప్రాణం.

దీనిక్కారణం నేనే.

ఆ రోజు అందరితో సినిమాకెళ్ళానే అనుకో. ఆ గంగమ్మ ప్రియుడు అది సినిమాకొచ్చిన నాడే వాడూ వస్తాడని తెలిసి కూడా దానితో తోడు రమ్మంటే వెళ్ళడమే ఇంత చిక్కు తెచ్చింది.

పల్లిగా వాళ్ళిద్దరూ ఆ రెస్మిల్లులోకి చూసుండగానే పోయారు నన్ను బైట ఒదిలేసి. పైగా చీకటి. నాకు మహాభయం వేసింది. అసలు మళ్ళా సినిమాహాల్లోకి పోదామే అనుకుంటున్న టైములో-రెండుచేతులు-వెనుకనుండి మెత్తగా ఒత్తాయి. కమ్మని సెంటు వాసన. పురుషుని స్పర్శ తగిలి సంవత్సరం పైగా అయింది. విడిపించుకుందాం అనుకుని జబ్బల పై చేతులు వేసాను. ఇంకా బిగించాడు. నన్ను నేనే తమాయించుకోలేక అతని రెండు చేతుల్ని మరింత గట్టిగా...

పైన తలుపుచప్పుడయింది. గబగబా వెళ్ళి తలుపుతీసింది వంట పాత్రలనూ ఆలోచనలనూ ఒదిలేసి.

నాన్న!...నాన్న!! ఆశ్చర్యంగా చూస్తూండి పోయింది మహాలక్ష్మి. "ఎందుకు నాన్నా ఇవి?"

"నీకే అమ్మా!" అంటూ కుంకుమభరిణె, గాజులు, పువ్వులు, పట్టుచీర అందించాడు నరసింహంగారు మహాలక్ష్మికి.

ం ం ం

రాత్రి పదిగంటలు.

శృంగారపత్రిక చదువుతున్న డాక్టరు గారికి ఆడపిల్ల అవసరంవచ్చింది.

పుస్తకాన్ని గిరాటేసి సినిమాహాలు వద్దకు బయలుదేరారు. ఆ రోజులా-మిల్లుముందు-చీకటిలో—అబ్బ... మగాడి ముఖం చూడని దానిలా ఎంత వెర్రి ఆవేశం... అంత సుఖాన్నందించిన ఆడదాని ముఖమైనా చూడలేదు. చూస్తే బావుణ్ను... మిల్లుముందుకు వచ్చాడు. మిల్లులో నుండి ఎవరో ఇద్దరు ఆడ, మగా ఉన్నారువస్తున్నారువార్ని చూసిప్రక్కకుతప్పుకున్నాడు డాక్టర్ గోపాలం గౌరవంగా.